## క్లుప్తంగా


### సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం



కారంచేడు: వాతావరణంలో వచ్చే మార్పులతో సీజనల్ వ్యాధులపై ఆరోగ్య సిబ్బందితో పాటు, ప్రజలు కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని స్థానిక ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ పీ కృష్ణకుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని పోతినవారిపాలెంలో విద్యార్థులకు, గ్రామస్తులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వేసవి తీవ్రత పెరుగుతుండటంతో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే ఇంటి పరిసరాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం జ్వరాలు, డెంగీ, టైఫాయిడ్, మలేరియా, చికెన్‌గున్యా వంటి వ్యాధులు సోకకుండా ముందస్తు మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పోతిన వెంకట్రావు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### క్యాన్సర్ వైద్య శిబిరం విజయవంతం

చీరాల రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రైట్ హాస్పిటల్ చీరాల, వాసవీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సాయిబాబా కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉచిత రొమ్ము క్యాన్సర్ వైద్య శిబిరం విజయవంతమయ్యింది. ఈ వైద్య శిబిరానికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్. రెహాన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మహిళల కోసం ఉచిత రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని హాస్పిటల్ నిర్వాహకులను అభినందించారు. శిబిరంలో 103 మంది వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వైద్యులు డాక్టర్ ప్రశాంత్, నాగూర్, ప్రత్యూష, శ్రావణ్ కుమార్ సిబ్బంది పాల్గొని తమ సేవలను అందించారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు వల్లంభట్ల వెంకటేశ్వర్లు, మల్లికార్జున, పి. శ్యాంసుందర్, జగదీష్, సురేష్‌బాబు, శివకుమార్, సత్యనారాయణ, జయచంద్ర, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.



మణికేశ్వరంలో అలంకరణలో మల్లీశ్వర స్వామివారు



యద్దనపూడి: అలంకరణలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి



అలంకరణలో పంగులూరు భీమలింగేశ్వరస్వామి



కారంచేడు పెదబజారులో ప్రత్యేక అలంకరణలో స్వామివారు



పేరాల శివాలయంలో రామలింగేశ్వరస్వామి



నక్కబొక్కలపాడులో అలంకరణలో మల్లికార్జునస్వామి



కోటప్పకొండ వెళ్తున్న కొప్పరపాలెం ప్రభ



చినగంజాంలో ప్రభను సిద్ధం చేస్తున్న భక్తులు

# ఓం శివోహం

- శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు
- భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి పర్వదినం

అద్దంకి/బల్లికురవ/మేదరమెట్ల/జే.పంగులూరు

అద్దంకి రూరల్: ఓం నమః శివాయ హరహర మహాదేవ శంభో అంటూ శివాలయాలు మారుమ్రోగాయి. నియోజకవర్గంలోని పలు గ్రామాలతో పాటు, దక్షిణ కాశిగా పేరుగాంచిన మణికేశ్వరం, పట్టణంలోని వీరభద్ర, కమతేశ్వర, నగరేశ్వర, రామలింగేశ్వర, తిమ్మాయపాలెం గ్రామంలోని గంగాపార్వతీ సమేత చంద్రమౌళీశ్వరస్వామి, చెరువు కొమ్ముపాలెం గ్రామంలోని కాశీవిశ్వేశ్వర స్వామి స్వామివారికి కల్యాణం నిర్వహించారు. దేవస్థానాల్లో శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి అభిషేకాలు, స్వామివారికి ప్రత్యేక అలంకరణతో భక్తులకు ఆ సదాశివుడు దర్శనం ఇచ్చాడు. అర్చకులు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం చేశారు. భక్తులు ఉపవాసం ఉండి రాత్రికి జాగరణ చేశారు. శివాలయాల్లో ఓం నమఃశివాయ నామ సంకీర్తనతో ఏకాహాలు నిర్వహించారు. ఆయా దేవాలయాలు విద్యుత్ బల్బుల కాంతులతో వెలుగులు విరజిమ్మాయి. మణికేశ్వరం గ్రామంలో స్వయంభువుగా వెలసిన మల్లీశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. దర్శించుకున్న భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆయా కార్యక్రమాలు ఆలయ ధర్మకర్తలతోపాటు దేవదాయ శాఖ ఈవోలు, ఆలయ కమిటీ పర్యవేక్షించారు.

■ బల్లికురవ మండలం నక్కబొక్కలపాడు గ్రామ సమీపంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి చిన అంబడిపూడి పార్వతి మల్లేశ్వరస్వామి గుంటుపల్లి అన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరాయలం, చెన్నుపల్లి గంగా పార్వతి సమేత పరుసవేదిశ్వరాయం, కొండాయపాలెం గంగాపార్వతి సమేత నీలకంఠేశ్వరాలయం, ముక్తేశ్వరం ముక్తి లింగేశ్వరస్వామి ఆలయం, కొప్పరపాడు జ్ఞాన ప్రసునాంభ సమేత కాళహస్తీశ్వరాలయం గ్రామాల్లోని శివాలయాల్లో ఉదయం 5 గంటల నుంచే స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, ప్రత్యేక అలంకరణ, అమ్మవార్లకు కుంకుమ పూజలు, రాత్రికి లింగోద్భవ కాలంలో అభిషేకం అలంకరణ చేపట్టారు.

■ పంగులూరు భీమలింగేశ్వరదేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారిని పుష్పాపలతో సుందరంగా ఆలంకరించి భక్తిశ్రద్ధలతో పూజించారు. శుక్రవారం రాత్రి నుంచి భక్తులు ఆలయ ప్రాంగణంలో శివరాత్రి జాగారం నిర్వహిస్తారు.



కారంచేడు శివాలయంలో భక్తుల ప్రత్యేక పూజలు



బాలకోటేశ్వరాలయంలో స్వామి ని దర్శించుకుంటున్న భక్తులు

**విద్యుత్ ప్రభలు, సాంస్కృతిక కార్యక్రమాలు..**

పర్చూరు/యద్దనపూడి/కారంచేడు/చినగంజాం: శివరాత్రిని పురస్కరించుకొని శివాలయాలు శివ నామ స్మరణతో మార్మోగాయి. చినగంజాం మండలం సోపిరాల లలితారామకోటేశ్వరాలయం, కొత్తపాలెం బాలకోటేశ్వరాలయం, చినగంజాం గంగా పార్వతీ సమేత చిదంబరేశ్వరాలయంలలో శివరాత్రి పూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేకువ జామున 3 గంటలు లింగోద్భవ కాలం నుంచి శివాలయాలలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. రామకోటేశ్వరాలయంలో అర్చకులు శంకరమంచి హనుమంతరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలకోటేశ్వరాలయంలో అర్చకులు రాము ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివాలయాలలో శివునికి అభిషేకాలు అనంతరం భక్తులు దర్శనార్థం వివిధ రకాల పూలతో అత్యంత శోభాయమానంగా అలంకరించారు. రెండు శైవక్షేత్రాలలో స్వామి వార్లను దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. అనంతరం శుక్రవారం రాత్రి దేవాలయాల ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అన్ని విద్యుత్ ప్రభలను ఆయా గ్రామాల ప్రజలు వారు నిర్మాణం చేసిన ప్రాంతాలలోనే ఏర్పాటు చేశారు, ప్రతి ప్రభ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు డ్యాన్స్‌లు, మిమిక్రీ, కామెడీ దృశ్యాలు ప్రదర్శించి తిరునాళ్లకు వచ్చిన భక్తులను అలరించారు.

■ కారంచేడు పెద్ద బజారులో కొలువైన గంగాభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కారంచేటి వీరాంజనేయశర్మ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సౌజన్యంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ప్రత్యేక పూజలు చేసి తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామంలోని హరేరామ ఆశ్రమంలోను స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. మండలంలోని స్వర్ణ శివాలయంలోను ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి భక్తుల జాగారం చేశారు.

■ యద్దనపూడి మండలంలోని పూనూరు త్రిపురాంతకస్వామి, యద్దనపూడి రామలింగేశ్వర స్వామి, గన్నవరం కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయాల్లో స్వామివారికి అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. గన్నవరం-మార్టూరు దండు దారి వద్ద వేంచేసి ఉన్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

**ఘనంగా మహాశివరాత్రి వేడుకలు..**

చీరాల అర్బన్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం చీరాల పట్టణ, పరిసర ప్రాంతాలలోని శైవక్షేత్రాలు శివనామ స్మరణలతో మార్మోగాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు శైవ క్షేత్రాలకు వచ్చి శివయ్య దర్శనం కోసం బారులుతీరారు. పట్టణంలోని చీరాల, పేరాల, ఈపూరుపాలెం, జాండ్రపేట, తోటవారిపాలెం, కొత్తపేటలోని పలు శైవ క్షేత్రాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నీలకంఠునికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకాలను నిర్వహించారు. పేరాలలోని పునుగు రామలింగేశ్వర స్వామి దేవాలయం భక్తులతో నిండిపోయింది. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూ కట్టారు. దేవాలయాలను విద్యుత్‌దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు ఆలయ ధ్వజస్థంబం వద్ద దీపాలు వెలిగించారు. పార్వతి అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయ శాఖ, ఆలయ కమిటీ చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలానే చీరాల ఆర్టీసీ డిపో నుంచి శైవ క్షేత్రాలు అయిన కోటప్పకొండకు 45 బస్సులు, శ్రీశైలం, సోపిరాల ప్రాంతాలకు ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేశారు. శుక్రవారం తెల్లవారజాము నుండిచి శనివారం ఉదయం వరకు స్పెషల్ బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ జె.శ్యామల తెలిపారు



పేరాల శివాలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు



మణికేశ్వరంలో దర్శనం కోసం క్యూలైన్‌లో నిలుచున్న భక్తులు



చెరువుకొమ్ముపాలెం గ్రామంలో కల్యాణ కార్యక్రమంలో భక్తులు

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



మహిళా జిమ్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం, నాయకులు



అద్దంకిలో కేక్ కట్ చేస్తున్న న్యాయమూర్తి, తదితరులు

- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

చినగంజాం: మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీడీవో యూబీ వరప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను మండల పరిషత్ సమావేశం భవనం నందు శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులను ఘనంగా సనత్కరించారు. మోటుపల్లి కార్యదర్శి కత్తి శైలజ, రాజుబంగారుపాలెం సర్పంచ్ భూలక్ష్మి, కార్యదర్శి జీ ఉషానాగేశ్వరి, కార్యాలయ సూపర్నిండెంట్ వీ కల్పన, మున్నంవారిపాలెం కార్యదర్శి కే సునీత, ఉపాధి హామీ ఏపీఓ గోలి లక్ష్మీదేవిలకు శాలువాలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో మహిళా పారిశుద్ధ్య కార్మికులను సత్కరిస్తున్న అతిథులు



అంబడిపూడిలో వేడుకలు నిర్వహిస్తున్న బీజేపీ మహిళ నాయకులు



చినగంజాంలో మహిళా ఉద్యోగులను సత్కరిస్తున్న ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది

అద్దంకి రూరల్/బల్లికురవ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహిళల ఆత్మగౌరవం కాపాడటంతోపాటు సంక్షేమ పథకాల అమలుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని జిల్లా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు కాశీ దేవి అన్నారు. అంబడిపూడి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బల్లికురవ, అద్దంకి మండలాల బాధ్యులు కాలేషాబాబు, శ్రీనివాసరావు, సుబ్రమణ్యం, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

■ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యురాలు నక్కా డెబోరా సరళ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ భవనల్‌లో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. దీనిలో భాగంగా 25 మంది మహిళలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంఘం జిల్లా అధ్యక్షుడు నక్కా కాంతారావు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

■ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శ్రావణి ప్రియదర్శిని కోర్టు భవనాల సముదాయంలోని కక్షిదారుల భవనంలో మండల న్యాయసేవాధికార సంస్థ, రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం. బుజ్జప్ప, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

**ఘనంగా మహిళా దినోత్సవం..**

చీరాల అర్బన్/వేటపాలెం/చీరాల రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం చీరాలలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆర్పీలను అభినందిస్తూ వారికి సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్, ఆయన సతీమణి కరణం గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీలు అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయంగా, విద్యాపరంగా సమస్యలను ఎదుర్కొంటున్నార న్నారు. ఇటువంటి సమస్యలను మహిళలు ధైర్యంగా ఎదుర్కొనాలన్నారు. అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, పార్టీ అధ్యక్షులు కొండ్రు బాబ్జి, రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత, కౌన్సిలర్లు గోలి స్వాతి, చుక్కా నాగలక్ష్మి, కో–ఆప్షన్ సభ్యులు షేక్ ఫాతిమా, కోడూరి నాగజ్యోతి, సుకీర్తన, సీఎంఎం సుబ్రహ్మణ్యం, సీఓలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అలానే నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పేరాలలోని నేతాజీ విగ్రహం వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సత్కరించి చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సూరగాని లక్ష్మి, గోలి జగదీష్, సేవా సమితి అధ్యక్షుల చుండూరి కృష్ణమూర్తి, పి.భానుచంద్రమూర్తి, సురేష్, ప్రసాద్, అన్నంరాజు సుబ్బారావు, మణి, చంద్రమౌళి, సత్యనారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు. పట్టణ పరిధిలోని ఎస్ఆర్‌పీఎం హైస్కూల్ ఆవరణలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన మహిళా జిమ్ భవనాన్ని ఎమ్మెల్యే కరణం, వెంకటేష్ దంపతులు పాల్గొన్నారు. డీఈ ఐసయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, ఏఈ కట్టా రవి, సిబ్బంది పాల్గొన్నారు.

■ ఇంటర్నేషనల్ వాకర్స్ ఎస్ఆర్అండ్‌పిఎం హైస్కూల్ చీరాల వాకర్స్ ఆధ్వర్యంలో మున్సిపల్ మహిళా పారిశుద్ధ్య కార్మికులు ఘనంగా సత్కరించారు. ఎక్కడ మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలు ప్రత్యక్షమవుతారని పెద్దలు చెప్తుంటారని ఈ సందర్భంగా వాకర్స్ అధ్యక్ష, కార్యదర్శులు పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ల గురుప్రసాద్‌లు పేర్కొన్నారు. అమ్మ మల్టీ స్పెషాలిటి కంటి హాస్పిటల్ అధినేత, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి ఆయన సతీమణి ప్రకాశం జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బేబీరాణి ఆధ్వర్యంలో హాస్పిటల్ ఆవరణలో హాస్పత్రిలో పనిచేసే మహిళా వైద్యులకు, సిబ్బందికి నూతన వస్త్రాలను బహూకరించారు. టీవి, ఏపీఎస్‌ఏపిఎస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జాగర్లమూడి లక్ష్మీపద్మావతిని ఘనంగా సత్కరించారు. వేటపాలెం మండలం కొత్తపేట గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ సర్పంచ్ చుండూరు వాసు పంచాయతీ కార్మికులు, మహిళా ఉద్యోగులను దుశ్వాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రభాకర్, పేరు రత్నం, దిలీప్, జూలియస్ తదితరలు పాల్గొన్నారు.

### ■ వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ యువత



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న భద్రారెడ్డి

అద్దంకి రూరల్: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన పట్ల ఆకర్షితులైన అద్దంకిలోని 16వ వార్డుకు చెందిన టీడీపీ యువ నాయకులు శుక్రవారం రాత్రి ఆ వార్డులో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరందరికి వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ వైవీ భద్రారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పానెం నరసింహారెడ్డి, వార్డు కౌన్సిలర్ మేడం రమణగోపాల్‌రెడ్డి, పట్టణ వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా బాలకోటేశ్వరస్వామి తిరునాళ్లు



సంప్రదాయ బద్ధంగా ఏర్పాటు చేసిన చిన్న ప్రభలు



రామకోటేశ్వరస్వామి మూల విరాట్



తిరునాళ్లలో కిక్కిరిసిన జనం



ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలు

చినగంజాం: శివరాత్రి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలలోని బాలకోటేశ్వరస్వామి ఆలయం వద్ద తిరునాళ్ల అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన విద్యుత్ ప్రభలు మిరుమిట్లుగొల్పుతూ అందరిని ఆకట్టుకుంటున్నాయి.

### స్వామివారి తెప్పోత్సవంలో పాల్గొన్న బాలాజీ



కారంచేడులో తెప్పోత్సవంలో పాల్గొన్న యడం

కారంచేడు: మహా శివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకొని మండల కేంద్రం కారంచేడు గ్రామంలోని రెండు చెరువుల మధ్యన కొలువైన కట్టామల్లేశ్వరస్వామి వారి తెప్పోత్సవంలో వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ సయన్వయకర్త యడం బాలాజీ పాల్గొన్నారు. శుక్రవారం రాత్రి నిర్వహించిన ఈ తెప్పోత్సవంలో పాల్గొన్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ దేవత గంగమ్మ తల్లి ఆలయంలోను ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు యార్లగడ్డ రజనీశ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, జాగర్లమూడి చౌదరి, వెంపరాల సుబ్బారాయుడు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.